
Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 157 | సోమవారం 17 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

IRS PUBLICATIONS
irspublications12@gmail.com



తిరుచానూరులో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## విద్యతోనే సామాజిక, ఆర్థిక అసమానతల తొలగింపు



- రాజ్యాంగం ఎల్లప్పుడూ మనుగడ సాగించే జీవపత్రం
- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్

**అమరావతి, సూర్యవాస్తవం:** ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించడం ద్వారానే సామాజిక ఆర్థిక అసమానతలు తొలగించడం సాధ్యమవుతుందని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అభిప్రాయపడ్డారని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవారు వ్యాఖ్యానించారు. మంగళగిరి సికె కన్వెన్షన్‌లో రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల సంఘం 'ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ కానిస్టిట్యూషన్ 75 ఇయర్స్' అనే అంశంపై ఆదివారం నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగం అనేది ఎల్లప్పుడూ ఒకేలా స్థిరంగా, ధృడంగా ఉండిపోకుండా పరిస్థితులకు కాలానుగుణంగా పరిణామం చెందుతూ ఎల్లప్పుడూ మనుగడ సాగించే జీవపత్రంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆర్టికల్ 368 పొందుపరిచారన్నారు. తద్వారా రాజ్యాంగ సవరణకు అవకాశాన్ని ఏర్పరచడం జరిగిందన్నారు. దేశంలో ప్రతి పౌరునికి ప్రసాదించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రాథమిక హక్కుల వల్లే సాధ్యమన్నారు. ఇందుకు చారువాలా అయిన మోడీ దేశ ప్రధాని కాగా, మహారాష్ట్రలో మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన తాను సుప్రీంకోర్టు

2 లో

## శ్రీసత్య సాయి బాబా జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దాం



- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేస్తున్నాం
- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి, సూర్యవాస్తవం:** ఈనెల 19 నుండి 23 వరకు పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా జరిగే కార్యక్రమాలను ప్రజలు భక్తాదులు మరియు పాత్రికేయ సోదరులు తమ వంతు సహ కారాలు అందించి వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ కోరారు,ఆదివారం ఉదయం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో మీడియా ప్రతినిధులతో పాత్రికేయ సమావేశం నిర్వహించి పలు విషయాలను జిల్లా కలెక్టర్ వెల్లడించారు,ఈ సందర్భంగా జిల్లా

2 లో



2 లో

19న ప్రధాని పర్యటనకు

## పకడ్బందీ భద్రత

- వీవీఐపీల పర్యటన ప్రాంతాల్లో 340 సిసి కెమెరాలతో గట్టి నిఘా
- అందరి సమన్వయంతో విధులు నిర్వహించాలి
- అనంతపురం రేంజ్ డీఐజీ డాక్టర్ షిమోషి, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్

## ఎన్టీఆర్‌తోనే బడుగులకు... రాజ్యాధికారం



- తెలుగు జాతి గుండె చప్పుడు అన్న ఎన్టీఆర్
- ఎమ్మెల్యే బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ
- అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ విగ్రవిష్కరణ
- మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు చేస్తా
- మంత్రి ఎస్ సవితమ్మ

**సోమందేపల్లి, సూర్యవాస్తవం:** ఎన్టీఆర్ తోనే బడుగుల కు రాజ్యాధికారం వచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలో నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభించారు, అంతకుముందు సోమందే పల్లె లోని కొత్తపల్లి క్రాస్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలతో ర్యాలీగా వచ్చారు, అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్టీఆర్ తోనే బడుగులకు రాజ్యాధికారం ఏర్పడిందని ఎన్టీఆర్ పేరే ఒక ప్రపంచమని ఈ పేరే ఒక చరిత్ర అన్నారు, తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ చిరస్థాయిలో ఉంటారని తెలుగోడి ఆత్మగౌరవాన్ని నినాదంతో ఢిల్లీ గడ్డను ఆనాటి ఢిల్లీ పెద్దలనుగడగడలాడించారు .నియోజక వర్గంలో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కలుగలేదన్నారు. అటువంటి సమయంలో అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశ పార్టీని స్థాపించి, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. సర్పంచులుగా, జెడ్పీటీసీలుగా, జెడ్పీ చైర్మన్లగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా ఎన్టీఆర్ అవకాశమిచ్చారన్నారు. పూల వ్యాపారం చేసుకునే తన తండ్రి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రిని చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. బడుగుల కు బాంధవుడైన అన్నఎన్టీఆర్ విగ్రహానికి తన జన్మధన్యమైందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు కూడా బడుగు, బలహీన వర్గాలకు చెందిన తనలాంటి వారెందరికో రాజకీయ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బడుగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ అని, ఆయన విగ్రహాలను నియోజక వర్గ వ్యాప్తంగా మండల, పంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అదేవిధంగా తండ్రికి తగ్గ తనయుడుగా బాలయ్య గారు సినిమా రాజకీయ రంగంలో సింహంలా గర్జిస్తున్నారని, సమాజ సేవలోను బాలయ్య తనదైన ముద్ర వేస్తున్నారన్నారు, బసవతారకం ట్రస్ట్ చైర్మన్ గా క్యాన్సర్ వ్యాధి గ్రస్తులు కు ఆపద్బాంధవుడుగా నిలిచారన్నారు. అటు సినిమా రంగంలో ఇటు సామాజిక రంగంలో బాలయ్య చేస్తున్న సేవలు గాను అవార్డు ఆయనకు దాసోహం అవుతున్నాయని అన్నారు. బాలయ్య చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించడం ద్వారా నా జన్మ ధన్యమైందని అని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎంపీ బీకే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధుర రెడ్డి , ధర్మవరం ఇంచార్జి పరిటాల శ్రీరామ్ , జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాలయ్య బాబు అభిమానులు పాల్గొన్నారు.

# వైభవంగా కాప్స్ రాక్స్ కార్తీక మాస వన భోజనాలు

## - ముఖ్యఅతిదులు మంత్రి పొంగూరు నారాయణ దంపతులు




**నెల్లూరు – సూర్య వాస్తవం, నవంబర్ 16:** రెండు కోట్ల రూపాయలతో బలిజ భవన్ అభివృద్ధి కోటి రూపాయల సొంత నిధుల నుండి మరో కోటి రూపాయలు సీ ఎస్సార్ నిధుల నుంచి కేటాయించి బలిజ భవన్ ఆధునికరించనున్నాము ఐక్యమత్యం గా ఉంటే అందరికీ మంచిది. పొంగూరు నారాయణ అన్నారు. మున్సిపల్ శాఖా మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే. పాల్గొన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి ప్రతిష్టాత్మకంగా కాప్స్ రాక్స్ ఆర్గనైజేషన్లో జరుగుతున్న వనభోజనాల కార్యక్రమం ఈ ఆదివారం నెల్లూరు బలిజ భవన్లో వైభవంగా జరిగింది. ముఖ్య అతిథులుగా మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ ,వారి సతీమణి రమా దేవితో పాటు కాపు కమ్యూనిటీలో నామినేటెడ్ పదవులు పొందిన పలువురు కాపులను సత్కరిస్తూ వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమం లో వేలాదిగా బలిజలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు రుద్ర హెూమం శివలింగ అభిషేకంలో పాల్గొన్నారు. గతంలో నారాయణ అధికారంలో మూడు ఎకరాల 20 సెంట్లు ప్రభుత్వ భూమిని బలిజ భవన్‌కి కేటాయించి, కోటి రూపాయల సొంత నిధుల నుంచి ఫండ్ ఇచ్చిన సంగతి విజేతమే. దానికి అదనంగా ఈరోజు సొంత నిధుల నుంచి కోటి రూపాయలు సిఎస్ఆర్ నిధుల నుంచి కోటి రూపాయలు కేటాయించి బలిజ భవన్ అభివృద్ధి చేసి పేదల వివాహాది శుభకార్యాలకు జరుపుకునే విధంగా ఒక కమిటీని రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కాప్రాక్స్ నెల్లూరు జిల్లా అడ్మిన్ పసుపర్తి కిషోర్, బావిశెట్టి కిషోర్, గునుకుల కిషోర్, నాగళ్ళ కృష్ణ, పవన్ కుమార్, రమేష్, జగదీష్, పవన్ కుమార్, కోటేశ్వర్రావు, పీఠాదిపతులు రాజరాజేశ్వరానంద స్వామి, బలిజ బంధువులతో వైభవంగా సాగింది.

# శ్రీలంక సమీపాన నైరుతి

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## - నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్ష సూచన



**నెల్లూరు – సూర్య వాస్తవం, నవంబర్ 16:** శ్రీలంక సమీపాన నైరుతి బంగాళాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి తమిళనాడు వైపు వెళ్లనుంది. దీని ప్రభావంతో బంగాళాఖాతం నుంచి తూర్పుగాలులు తమిళనాడు, దానికి ఆనుకుని దక్షిణ కోస్తా, రాయలసీమ వైపు వీస్తున్నాయి. ఆదివారం దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపారు. సోమవారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అతిభారీ, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్షాలు,
18 వ తేదీన నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరకోస్తాలో పొడి వాతావరణం కొనసాగుతుందని పేర్కొంది. వాయవ్య భారతం నుంచి గాలులు కోస్తా, రాయలసీమ వరకు వీస్తుండడంతో శనివారం చలి పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఆరు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. రానున్న రెండు రోజుల్లో చలిగాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా, అల్పపీడనం రాగల 24గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే, ఈనెల 21న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో ఈ నెల 24, 27 తేదీల మధ్య కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# లోతువాని గుంటలో

# గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు భస్మం



**నాయుడుపేట – సూర్య వాస్తవం, నవంబర్ 16:** నాయుడుపేట పట్టణంలోని లోతువానిగుంటలో ఆదివారం ఉదయం చోటుచేసుకున్న ప్రమాదంలో ఒక పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది.
ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా పేలడంతో సుబ్బమ్మకు చెందిన ఇల్లు మంటల్లో చిక్కుకుని పూర్తిగా భస్మంగా మారింది. సమాచారం అందుకున్న నాయుడుపేట అగ్నిమాపక సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. ఈ అగ్ని ప్రమాదంలో ఇంటి నిర్మాణం కోసం బీరువాలో దాచిన రెండు లక్షల రూపాయల నగదు, బంగారు ఆభరణాలు, గృహోపకరణాలు సహా మరెన్నో విలువైన వస్తువులు మంటలకు ఆహుతయ్యాయి.
రోజువారీ కూలి పనులతో జీవనం సాగిస్తున్న తమకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని బాధితురాలు సుబ్బమ్మ వేడుకున్నారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

### - మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**నెల్లూరు – సూర్య వాస్తవం, నవంబర్ 16:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌లి ను సంప్రదించవచ్చును.కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది.అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఐసిడిఎస్‌లో 'మోనార్క్' హల్‌చల్..!

### - కిందిస్థాయి అధికారి పెత్తనం బెంబేలెత్తిపోతున్న కాంట్రాక్టర్లు

### - ప్రతి బిల్లుకు పర్సంటేజీ - మాట వినని సిబ్బందిపై షోకాజ్ నోటీసులు..!

**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం, నవంబరు 16:** అనంతపురం జిల్లాలోని ఐసిడిఎస్ కార్యాలయంలో ఓ సీనియర్ అసిస్టెంట్ మోనార్క్‌లా మారి హల్‌చల్ చేస్తున్నారు. ఆయన చెప్పిందే సిబ్బంది వినాలి, ప్రతి బిల్లుకు పర్సంటేజీ ఇవ్వాలి, లేదంటే అందరినీ ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బందులు పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా క్రింది స్థాయి సిబ్బందిపై పెత్తనం చేస్తుండడంతో విధుల నిర్వహణ ఆటంకంగా మారిందని కొందరు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ పని చేసినా ఐసిడిఎస్ పీడీ పేరు చెబుతూ కిందిస్థాయి సిబ్బందిపై పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.ఐడిసిఎస్ కార్యాలయం ఓ సీనియర్ అసిస్టెంట్ కనుసన్నల్లో సాగుతోంది. అక్కడ ఆ అధికారి చెప్పిందే వేదం. ఎవరైన సిబ్బంది ఎదురు మాట్లాడితే చాలా అతన్ని ఏదో ఒక సాకుతో డిప్యూటేషన్‌పై మరో చోటుకు మార్చడం, లేదంటే అనవసరపు షోకాజ్ నోటీసులు ఇచ్చి ఇబ్బందుల పాలు చేస్తున్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా సరఫరా అయ్యే కిట్లు, పాలు, గ్రుడ్లు వంటి వాటిల్లో కూడా ఆ అధికారి పర్సంటేజీ తీసుకుంటున్నారు. కొంత మంది కాంట్రాక్టర్లు ఆ అధికారి చెప్పిన డబ్బులు ఇవ్వలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెలా పెడుతున్న బిల్లులో 10 శాతం పర్సంటేజీ అడుగుతున్నారు. లేదంటే ఆ బిల్లు మంజూరు కాకుండా ఇబ్బందుల పాలు చేస్తున్నారు. కొంత మంది సిడిపివోలు అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే కిట్లకు ట్రాన్స్‌పోర్టు వాహనాలు పెట్టారు. ఆ బిల్లుల్లో కూడా ఆయన పర్సంటేజీ అడుగుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. లేదంటే ట్రాన్స్‌పోర్టు విషయం ఉన్నతాధికారులకు చెప్పి రద్దు చేపిస్తానని బెదిరిస్తున్నట్టు తెలుస్తోంది. ఇలా ఆ కార్యాలయంలో జరిగే ప్రతి పనికీ ఓ రేటు వసూలు చేస్తున్నట్టు సమాచారం. అన్నీ తెలిసినా ఐసిడిఎస్ ఉన్నతాధికారులు మౌనం వహించడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ సీనియర్ అసిస్టెంట్ కూడా ఆ పీడీ పేరు చెప్పి వసూళ్ల పర్వానికి తెరతీశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిపంచి ఓ సీనియర్ అధికారి ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# నేడు డయల్ యువర్ ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండి

### - విద్యుత్ సమస్యలు, సూచనలను నేరుగా సిఎండికి కు తెలియజేయవచ్చు

### - శివశంకర్



నెల్లూరు – సూర్య వాస్తవం, నవంబర్ 16: విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు డయల్ యువర్ ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమాన్ని ఈ నెల 17వ తేదీ ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ప్రకటించారు.ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా నెల్లూరు జిల్లాకు చెందిన విద్యుత్ వినియోగదారులు 8977716661 నంబరుకు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలు, సూచనలు, ఇబ్బందులను నేరుగా సిఎండికు తెలియజేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యలను అత్యవసరంగా, సమయానుసారం పరిష్కరించడానికి ఏపీ ఎస్పీడీసీఎల్ వైపు నుంచి సమగ్ర చర్యలు తీసుకుంటామని సిఎండి పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా, ఈ కార్యక్రమంతో పాటు వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు: 1912, 1800 425 155333 లేదా వాట్సప్ నంబర్: 91333 31912 ద్వారా కూడా తమ విద్యుత్ సమస్యలను అధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, నవంబర్ 16 :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం.ఏపీ.జివో.వి.ఇన్) వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అయ్యప్ప మాలదారులకు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో అన్నదానం

**- ప్రత్యేక పూజలు, నిమ్మల శ్రీధర్‌కు ఘన సన్మానం**



**గోరంట్ల - సూర్య వాస్తవం, నవంబర్ 16:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆశీస్సులతో గోరంట్ల పట్టణం లోని సోమేశ్వర ఆలయం వద్ద గల ధామరఒడ్డు లోని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం నందు మొదటి రోజు అన్నదానం కార్యక్రమం ను టిడిపి నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ సొంత నిధులతో అయ్యప్ప స్వామి మాల దారులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన పురోహితులు తారనాథ శర్మ అన్నదాత నిమ్మల శ్రీధర్ తో పాటు మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, కన్నారెడ్డి, మరెడ్డి పల్లి నరసింహప్ప, మామిడికాయల హరిప్రసాద్, కురుబ మహేంద్ర, కురుబ మల్లికార్జున, డీలర్ రమేష్, డీలర్ ఎస్వీ నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### పి.కొత్తపల్లి సహకార బ్యాంక్ కార్యాలయంను ప్రారంభించిన

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఈశ్వర్





**పామిడి - సూర్యవాస్తవం, నవంబర్ 16:** పామిడి పట్టణం ఎద్దులపల్లి రోడ్డు నందు ఆదివారం రోజున పి.కొత్తపల్లి సహకార బ్యాంక్ చైర్మన్ బొల్లు శ్రీనివాస రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆయన నూతన సహకార బ్యాంక్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనంత సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు

**• అనర్హుల పాలవుతున్న ప్రభుత్వ స్థలాలు డాక్యుమెంట్‌కి రూ.20వేలు అక్రమ వసూళ్లు**

**• సబ్‌రిజిస్ట్రార్ రోజువారి ఆదాయం రూ.లక్షల్లో అనధికారికంగా ప్రైవేట్ సైన్యం విధులు**





**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం, నవంబరు 16:** అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్న అర్బర్, రూరల్ సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయాల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు యథేచ్ఛగా జరిగిపోతున్నాయి. ప్రభుత్వ స్థలాలు అనర్హుల పాలవుతున్నాయి. ఒక్కొక్క డ్యాకుమెంటుకు రూ.20 వేల పైన వసూల్లు చేస్తున్నారు. దీని కోసం ఓ ప్రయివేటు సైన్యమే ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రయివేటు సైన్యానికి వారానికి రూ.5 వేల నుంచి రూ.10 వేల రూపాయపైన వేతనాలు చెల్లిస్తూ వారితో అక్రమ వసూళ్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఎసిబి దాడుల నుంచి చాకచక్యంగా తప్పించుకునేందుకు ఎక్కడపడితే అక్కడ ప్రయివేటు సైన్యం అక్రమ వసూళ్ల డబ్బును సాయంత్రానికి ముట్టచెబుతున్నారు. అనంతపురం అర్బన్, రూరల్ సబ్‌రిజిస్ట్రర్లు రోజువారి ఆదాయం రూ.లక్షల్లో ఉంటోంది.



**అర్బన్ కార్యాలయంలోలో చెప్పేది నీతులు, చేసేది అక్రమాలు :** అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రర్ పరిధిలో అనంతపురం రూరల్, బుక్కరాయసముద్రం, కురుగుంట, నారాయణపురం, పాపంపేట రూరల్, రాచానపల్లి, సోమలదొడ్డి, ఉప్పరపల్లి పంచాయతీలు వస్తాయి. ఈ గ్రామాలకు సంబందించిన భూముల క్రయవిక్రయాలు ఈ కార్యాలయంలో జరుగుతాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూములు, నిషేధిత భూములు రిజిస్ట్రేషన్లు చేయకూడదని పై స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు ఆదేశాలు జారీ చేస్తున్నా సబ్ రిజిస్ట్రార్ల తీరు మాత్రం చలనం రావడం లేదు. ఇటీవల కాలంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి పట్టాలు కూడా ఇంటి గుత్త, కరెంట్ బిల్లు ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి. అక్కడి సబ్‌రిజిస్ట్రర్ మాత్రం నీతులు చెబుతూ... కావాల్సిన వారికి అడ్డదారిలో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. సామాన్య ప్రజలు ఎవరైన వెళ్లితే మాత్రం నిబంధనలు ఒప్పుకోవని నీతులు చెప్పడం, కొందరి బ్రోకర్ల ద్వారా డ్యాకుమెంటుకు రూ.20వేలు ఇస్తే నిబంధనలను పక్కనపెట్టి అక్రమంగా రిజిస్ట్రేషన్ల చేస్తున్నారు. ఆయన మాత్రం తాను కొన్ని రోజులు మాత్రమే ఉంటానని, ఏ పని చేయనని ప్రగల్భాలు పలుకుతూ దొంగ రిజిస్ట్రేషన్లను యథేచ్ఛగా చేస్తున్నారు. ఆయనకు కావాల్సిన డ్యాకుమెంటు రైటర్లకు, కావాల్సిన బ్రోకర్లకు మాత్రం అడ్డదారిలో రిజిస్ట్రేషన్లు చేశారు. ప్రభుత్వం అధికారికంగా కొన్ని డి-పట్టాలు మంజూరు చేస్తే, చేసినవాటికి అదనంగా కొన్ని వేల నకిలీ పట్టాలు చలామణి అవుతున్నాయి. నేటికీ పై గ్రామాలకు సంబంధించి సివిల్ కోర్టులో పలు కేసులు నడుస్తున్నాయి. కోర్టులో కేసులున్న స్థలాలకు కూడా రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి. అందులో భాగంగానే అనంతపురం కురుగుంట గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 93/3బి, 89లో ప్రభుత్వం 2018 సంవత్సరం ఇంటి పట్టాలు మంజూరు చేశారు. అయితే ఈ భూమిలో మంజూరు చేసిన ఇంటి పట్టాలు కొన్ని అయితే, వందలకు పైగా నకిలీ పట్టాలు పుట్టుకొచ్చాయి. నిబంధనలను పక్కకు పెట్టి, ప్రస్తుత సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్లు జరిపేశారు. అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రర్ పరిధిలోని ఎన్నో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. కురుగంట్ల గ్రామంలో ప్రభుత్వ భూమి అయిన డిపట్టాలకు సర్వే నెంబరు 94-3బి లో ప్లాట్ నెంబర్లు 200, 201, 202లకు ఒక్కొక్క డ్యాకుమెంటుకు రూ.20 వేలు తీసుకుని ప్రస్తుతం అర్బన్‌లో ఉన్న సబ్‌రిజిస్ట్రర్ అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారు. పైకి మాత్రం ఏమీ తెలియని విధంగా నీతులు వల్లిస్తూ వచ్చిన వారికి సాకులు చెబుతూ పంపిస్తున్నారు.

**రూరల్ కార్యాలయంలో అందినంత దోచుకో :** రుద్రంపేట వద్ద ఉన్న అనంతపురం రూరల్ సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయంలో అక్కడి అధికారులు అందినంత దోచుకుంటున్నారు. డబ్బులిస్తే మాత్రం నగరంలోని టవర్‌క్లాక్ కూడా రిజిస్ట్రేషన్ చేసేలా వారి వ్యవహారం ఉంది. అక్కడి సబ్‌రిజిస్ట్రర్‌కు రోజుకు ఆదాయం రూ.5 లక్షలపైనే ఉంటుంది. ఈ డబ్బంతా సాయంత్రానికి ఆయన ఏర్పాటు చేసుకున్న ప్రయివేటు సైన్యం వసూళ్లు చేసి రహస్య ప్రాంతంలో అందజేస్తుంది. రూరల్ సబ్‌రిజిస్ట్రర్ అశోక్‌నగర్‌లో ఐదు అంతస్తుల భవనాన్ని నూతన హంగులతో నిర్మిస్తున్నారు. ఇక్కడ వచ్చిన డబ్బంతా ఆ బహుళ అంతస్తు భవనానికి ఖర్చు పెడుతున్నారని ఆ కార్యాలయ సిబ్బందే బహిరంగంగా చెప్పుకుంటున్నారు. రూరల్ కార్యాలయంలో జరిగే అక్రమ రిజిస్ట్రేషన్లపై వచ్చే కథనంలో వివరాలతో చూద్దాం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సబ్ రిజిస్ట్రర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు

# పండిట్ ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి

**• నోబెల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు**





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, నవంబర్ 16:** రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ (భాష పండిట్) పోస్టులను భర్తీ చేయడానికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు అమలు చేయాలని నోబెల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం రాయచోటిలో నిర్వహించిన రాయచోటి డివిజన్ నోబెల్ టీచర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్‌లో బదిలీ పొంది ఇప్పటికీ రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. టెట్ పరీక్షపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఫిర్యాదు దాఖలు చేసినందుకు అభినందిస్తూ, కేంద్ర ప్రభుత్వంతో కూడా చర్చలు జరిపి ఉపాధ్యాయులకు అనుకూలమైన నిర్ణయం తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవాధ్యక్షులు రెడ్డి రమేష్ మాట్లాడుతూ నోబెల్ టీచర్ అసోసియేషన్ నిర్మాణం పూర్తిగా మండల స్థాయిలోనే బలోపేతం అవుతుందని, అందువల్ల మండల కమిటీలు సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలని సూచించారు. అనంతరం డైట్







ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గెజిటెడ్ పదోన్నతులకు స్టేటస్కో లేనందున ప్రధానోపాధ్యాయులకు డైట్ సీనియర్ లెక్చరర్లుగా, స్కూల్ అసిస్టెంట్లకు లెక్చరర్లుగా పదోన్నతలకు ప్రభుత్వం చర్యలు చేపట్టేలా కృషి చేయాలన్నారు. తర్వాత వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు జయన్న, వేణుగోపాలరావు, దుర్గేశ్వర్‌రాజు, రియాజ్, రామకృష్ణ నాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. రాయచోటి కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక రాయచోటి మండల ఎన్‌టిఏ అధ్యక్షులుగా గోవిందు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా అమర్నాథ్, గౌరవాధ్యక్షులుగా పాలగిరి పకీర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## నవంబర్ 17, 18 తేదీల్లో
## టీచ్ టూల్ లెవల్ - 2 మండల స్థాయి ట్రైనింగ్

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, నవంబర్ 16:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "టీచ్ టూల్ ట్రైనింగ్" కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లాలో మండల స్థాయి లెవల్ - 2 ట్రైమింగ్ ప్రోగ్రామ్ రూపంలో నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. జిల్లాలో బోధన నాణ్యతను పెంపొందించడానికి భాగంగా, ఇంతకుముందు 61 మంది డి ఆర్ పి ఎస్‌కు శిక్షణ ఇవ్వడం పూర్తయ్యింది. ఇప్పుడు ఈ డిఆర్పిఎస్ మొత్తం 30 మండలాల్లో పనిచేస్తున్న 597 మంది ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు ట్రైనింగ్ అందించనున్నారు. తరగతి గదుల్లో విద్యార్థులు ఆకర్షితులయ్యే విధంగా బోధన పద్ధతులను అభివృద్ధి చేయడం, ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాలను పెంపొందించడం ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. పాఠం సమయంలో ఉపాధ్యాయులు వివరిస్తున్న అంశాలను విద్యార్థులు ఎంతవరకు అర్థం చేసుకుంటున్నారు. ఎంతవరకు సద్వినియోగం చేసుకుంటున్నారు. వంటి అంశాలను కూడా ఈ కార్యక్రమం లోపల సమగ్రంగా పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి, అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా.కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తరగతి గదుల్లో బోధనా తీరు ఎలా ఉందో పరిశీలించి, ఉపాధ్యాయులకు అవసరమైన అకడమిక్ మార్గదర్శకత అందించడమే ఈ శిక్షణ యొక్క ప్రాధాన్యం. ఆధునిక విద్యా అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేయడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుంది. విద్యార్థి - కేంద్రిత బోధనను బలోపేతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది అని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు అందరూ కలిసి ఈ మండల స్థాయి ట్రైమింగ్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు.

## అన్నమయ్య డీసీసీ
## జనరల్ సెక్రెటరీగా సయ్యద్ సమీరుద్దీన్



**రాయచోటి - సూర్యవాస్తవం, నవంబర్ 16:** అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా గుర్రంకొండ నివాసి ప్రముఖ ఆర్టిస్ట్ సయ్యద్ సమీరుద్దీన్‌ను నియమిస్తూ డిసిసి అధ్యక్షుల గాజుల భాస్కర్ ఆదివారం. స్థానిక డిసిసి కార్యాలయంలో నియామ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సమీరుద్దీన్ మాట్లాడుతూ బీహార్ లో ఎన్నికల సంఘం ఎన్నో ఇబ్బందులను కల్పించిందన్నారు. తల్లిదండ్రుల పుట్టిన తేదీ సర్టిఫికెట్లను సమర్పించా లంటూ తీవ్రమైన ఆంక్షలు విధించిందని, తద్వారా అత్యధిక సంఖ్యాకులు ఓటర్లుగా నమోదు చేసుకోలేకపోయారని ఆయన పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమి పార్టీలను నిరాశపరిచా యన్నారు. దీనిపై వారు నిశితంగా ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు పూర్తి కృషి చేస్తానని చెప్పారు. తనను జనరల్ సెక్రటరీగా నియమించిన డీసీసీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ కి, ఈ పదవి రావడానికి సహకరించిన పీలేరు నియోజకవర్గం కన్వీనర్ సోమశేఖర్ రెడ్డికి, మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ సెక్రటరీ అమీర్ భాషా, డిసిసి వైస్ ప్రెసిడెంట్ ధర్బార్ భాష, డిసిసి జనరల్ సెక్రెటరీ ఖాదర్ ఖాన్, సుండుపల్లి మండల అధ్యక్షుడు సల్మాన్, అర్షద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా
## వైఎస్సార్సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం

- 30 వ వార్డ్‌లో రచ్చబండ



**గుంతకల్లు - సూర్యవాస్తవం, నవంబర్ 16:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వై వెంకటరామ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు 30వ వార్డ్ వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అధ్యక్షతన జరిగిన రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏం డి ఆర్ ఖలీల్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అబ్దుల్ బాసీద్, గుంతకల్లు నియోజకవర్గ పబ్లిసిటీ అధ్యక్షులు విష్ణువర్ధన్, పబ్లిసిటి వింగ్ గుంతకల్లు అధ్యక్షులు బి రామ్మోహన్ రాయల్ గుంతకల్లు నియోజకవర్గ వాలంటరీ అధ్యక్షులు వాల్మీకి పవన్ కుమార్, క్రిస్టియన్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆనంద్ టౌన్ సెక్రటరీ ఛత్రపతి శివ కుమార్ నాయకులు, పి మస్తాన్, జహీర్, దస్తగిరి, దాహనుంజయ, మధు, జోషప్ పార్టి శ్రేణులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హిందూపురంలో బాలకృష్ణ.. ఓ గెస్ట్ ఆర్టిస్ట్..!

- మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఏం అభివృద్ధి చేశారు? • హిందూపురానికి తాగునీటి సమస్య తీర్చింది వైఎస్ఆర్
- పోలీస్, రెవన్యూ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని బాలకృష్ణ పీఏల అరాచకం
- గతంలో పీఏలు బాలాజీ, శేఖర్ ఏం చేశారో అందరికీ తెలుసు • కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో రావణకాష్టం
- పోలీసులు మీ ప్రతిష్టను దిగజార్చుకోవద్దు • టీడీపీ గూండాల దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయలేరా?
- మీరున్నది తెలుగుదేశం నాయకులకు ఊడిగం చేయడానికా? • వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మండిపాటు
- హిందూపురం శివారులో అనంత, పెద్దారెడ్డి, వైసీపీ నేతలను అడ్డుకున్న పోలీసులు
- నిరసనగా రోడ్డుపైనే బైఠాయించిన నాయకులు • చివరకు అరెస్ట్ చేసి అనంతపురం తరలించిన పోలీసులు





**అనంతపురం, హిందూపురం - సూర్య వాస్తవం, నవంబర్ 16 :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి హిందూపురంలో ఆ పార్టీని గెలిపిస్తున్నా ప్రజలకు ఒరిగిందేమీ లేదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. బాలకృష్ణ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని.. ఎన్నికలకు ముందు కుటుంబ సభ్యులతో రావడం, ఆ తర్వాత సినిమాలకు పరిమితం కావడం పరిపాటిగా మారిందన్నారు. హిందూపురం నియోజకవర్గానికి బాలకృష్ణ గెస్ట్ ఆర్టిస్ట్ అని వ్యాఖ్యానించారు. శనివారం హిందూపురంలో వైసీపీ కార్యాలయంపై టీడీపీ గూండాలు దాడి చేసిన విషయం తెలిసిందే. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి అనంతపురం నుంచి హిందూపురానికి బయలుదేరిన అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహం వద్దే టూటౌన్ సీఐ శ్రీకాంత్, పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై మండిపడ్డ అనంత.. చివరకు హిందూపురం వెళ్లారు.

**హిందూపురం శివారులో అడ్డుకున్న పోలీసులు :** హిందూపురం పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీ వద్దకు చేరుకోగానే అనంతతో పాటు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, వైసీపీ అనంతపురం నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, ఇతర నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. పట్టణంలోకి అనుమతించేది లేదని తేల్చిచెప్పారు. ఆ క్రమంలో పోలీసులకు, అనంతకు మధ్య వాగ్వాదం జరిగింది. పార్టీ కార్యాలయంపై టీడీపీ మూకలు దాడి చేస్తే పరిశీలించేందుకు రాకూడదంటే ఎలా? అని సూటిగా ప్రశ్నించారు. తాము అల్లర్లు చేయడానికి వెళ్లడం లేదని, పార్టీ శ్రేణులకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. తమను అడ్డుకోవడం తగదంటూ రోడ్డుపైనే వైసీపీ నాయకులు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చివరకు పోలీసులు వారిని వాహనాల్లో అనంతపురం తరలించారు. అనంతపురంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు అనంతతో పాటు ఇతర నాయకులను తీసుకొస్తున్నారన్న సమాచారం అందుకున్న వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున కోర్టు రోడ్డుకు చేరుకున్నారు. పోలీస్ వాహనం రాగానే రోడ్డు మీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు అనంతను ఆయన స్వగృహానికి చేర్చి మళ్లీ బయటకు వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

**కూటమి పాలనలో రావణకాష్టం :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హిందూపురంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ గూండాలు, అల్లరి మూకలు దాడి చేసి సిబ్బంది, కార్యకర్తలను గాయపర్చారన్నారు. దాడిలో గాయపడ్డ వారితో పాటు పార్టీ శ్రేణులతో మాట్లాడేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. ఎక్కడికక్కడ కీలక నాయకులను గృహ నిర్బంధం చేయడం ఏంటని ప్రశ్నించారు. తాము అల్లర్లు చేయడానికో, రెచ్చగొట్టడానికో వెళ్లలేదని స్పష్టం చేశారు. తమపై పోలీసులు జులుం ప్రదర్శించి అరెస్ట్ చేశారన్నారు. పోలీసులున్నది టీడీపీ నాయకులకు తొత్తుగా ఉండాలని కాదన్నారు. టీడీపీ గూండాలు ఏం చేసినా పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ వ్యవస్థను టీడీపీకి ఊడిగం చేయడానికి ఏర్పాటు చేయలేదన్న విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. పోలీసులు తమ ప్రతిష్టను వాళ్లే దిగజార్చుకుంటున్నారని మండిపడ్డారు. అధికారం ఉందనో..పశుబలం ఉందనో తమ గొంతు నొక్కాలంటే అది ఎవరి తరం కాదని టీడీపీ నాయకులను హెచ్చరించారు. ఈ రోజు వాళ్లు నాటుతున్న విత్తనమే మహావృక్ష మవు తుందన్నారు. మీ వికృత చేష్టలు, అధికార దురహంకారానికి ఎవరూ తలొగ్గమని స్పష్టం చేశారు. పోలీసులు రెడ్‌బుక్ రాజ్యాంగం కాకుండా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

**ప్రజల పక్షాన ఉంటాం..ఎవరికీ భయపడం :** హిందూపురంలో పోలీస్, రెవెన్యూ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏలు అరాచకం చేస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ నియోజకవర్గానికి
ఏం చేశారని ప్రశ్నించారు. హిందూపురం పట్టణానికి తాగునీటి సమస్య తీర్చిన ఘనత కూడా వైఎస్ రాజశేఖరరెడ్డికి దక్కుతుందని గుర్తు చేశారు. గతంలో బాలకృష్ణ పీఏలుగా ఉన్న శేఖర్, బాలాజీలు హిందూపురంలో ఏం చేశారో అక్కడి ప్రజలకు తెలుసన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని, ఎవరికీ భయపడేది లేదని తెలిపారు.






# ఝరికోన ప్రాజెక్టు సాగునీటి కాలువలు నిర్మాణానికి నిధులు వెంటనే మంజూరు చేయాలి

- రెండు దశాబ్దాల రాజకీయ నిర్లక్ష్యానికి ముఖ్యమంత్రి ముగింపు పలకాలి • ఝరికోన జలాలను బీడు భూముల్లో పారించి సద్వినియోగం చేయాలి
- ఎన్డీఏ కూటమి నేతలు,ప్రభుత్వం రైతుల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చాలి • సుండుపల్లి బహుదా జల సంరక్షణ, జలసాధన సమితి కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, నవంబర్ 16:** అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా సంబేపల్లె మండలం,కలకడ మండలాల సరిహద్దులో బహుదా దానిపైన ఝరికోన ప్రాజెక్టు(బహుదా జలాశయం) నుంచి సుండుపల్లె మండలంలో నిర్దేశించిన ఆయకట్టు భూములకు సాగునీరు అందించేందుకు కాలువలు నిర్మాణానికి నిధులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి, పనులు పూర్తి చేయాలని సుండుపల్లి బహుదా జల సంరక్షణ, జలసాధన సమితి కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఆదివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. 2005 సంవత్సరంలో 46.63 కోట్ల రూపాయల అంచనాలతో పరిపాలన అనుమతులు నిధులు మంజూరు చేయడం జరిగిందని, 2006 సంవత్సరంలో ప్రాజెక్టు కట్టి,మొరవ పనులు 2009 సంవత్సరం నాటికి పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు అనేక సార్లు ప్రాజెక్టు నిండి మొరవ పారిందని ఆయన తెలిపారు. సాగునీటి కాలువలు



పనులు నిధులు మంజూరు చేయకుండా పోవడంతో నేటికీ మొదలెట్టకుండా రెండు దశాబ్దాలుగా రాజకీయ నిర్లక్ష్యానికి గురైందని, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించి, పనులు పూర్తి చేసి ముగింపు పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కరువు పీడిత ప్రాంతంలో నిరుపయోగంగా ఉన్న ఝరికోన జలాలను బీడు భూముల్లో పారించి సద్వినియోగం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఝరికోన ప్రాజెక్టు తూము వెంటనే తయారు చేయాలని, ప్రాజెక్టు వద్ద వెళ్ళాడానికి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు సత్వరం చేపట్టాలని, అలాగే ఝరికోన ప్రాజెక్టు సామార్థ్యాన్ని 2 టియంసిల స్థాయికి పెంచి హంద్రీ - నీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణ జలాలతో నింపాలని ఆయన కోరారు. ఆ ప్రాజెక్టు నిర్వహణ, పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఇంజనీరింగ్ అధికారిని నియమించాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి నేతలు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర రవాణా యువజన క్రిడలు శాఖ మంత్రి వర్యులు ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం తరపున భాద్యత తీసుకొని రైతుల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అనంత తహశీల్దార్ కార్యాలయంలో
# దొంగ పట్టాల హల్‌చల్....?

• ఓ అధికారి సంతకాలతో 600పైన దొంగ పట్టాలు...? • ఒక్కో పట్టాకు రూ.50వేల వసూళ్లు...?
• ఆ పట్టాల రికార్డులను మాయం చేసిన అధికారులు భూసమస్యలతో ప్రజల అగచాట్లు
• ఆ ఆర్ఐ తీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు





**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, నవంబరు 16:** అనంతపురం తహశీల్దార్ కార్యాలయంలో ఓ అధికారి సంతకాలతో అర్బన్, రూరల్ పరిధిలో సుమారు 600పైన దొంగ పట్టాలు చలామణిలో ఉన్నాయి. ఒక్కో పట్టా కోసం సుమారు ఒక్కొక్కరి నుంచి రూ.20 వేల నుంచి రూ.50వేలు, విలువైన భూములయితే రూ.5లక్షల వరకు అక్రమంగా వసూలు చేసినట్టు సమాచారం. తీరా ఆ పట్టాల నమోదు రికార్డును మాయం చేశారు. దీంతో భూ బాధితులు సమస్యలతో తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అర్బన్ ఆర్ఐ తీరుతో కూడా ప్రజలకు అగచాట్లు తప్పడం లేదు. అనంతపురం అర్బన్, రూరల్ పరిధిలో ప్రభుత్వ భూములు, ఇళ్ల స్థలాలు మంచి రేటు పలుకుతున్నాయి. ఇవి విలువైన భూములు కూడా. ప్రభుత్వ స్థలాలు అమ్మడం, కొనడం చేయకూడదు. ఎవరికి పట్టాలు ఇస్తే వారే ఉండాలి. కానీ ఓ అధికారి 2022 సంవత్సరంలో ఇదే అవకాశంగా భావించి ఆర్ఐల సహకారంతో సుమారు 600 పైన పట్టాలు మంజూరు చేసినట్టు సమాచారం. ఆ అధికారి తన ఇంట్లోనే ఓ ప్రయివేటు వ్యక్తిని నియమించుకుని ఆ వ్యక్తి చేత పట్టాలను, రికార్డులను రాయించుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆ ప్రయివేటు వ్యక్తి రికార్డులను రాస్తున్న దృశ్యాన్ని కొందరు వీడియోని కూడా తీశారు. ఈ వీడియోలో ఆ అధికారి, ప్రయివేటు వ్యక్తి చేస్తున్న దొంగ రికార్డుల వ్యవహారం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పట్టాలతో వచ్చిన డబ్బుతో ఆ అధికారి బహుళ అంతస్తు భవనాన్ని కూడా నిర్మించారు. పట్టాలు అయితే మార్కెట్‌లో చలామణితో ఉన్నాయి. ఏద్కెన సమస్య వచ్చినప్పుడు మాత్రం బాధితులు తహశీల్దార్ కార్యాలయానికి వస్తే ఆ పట్టాలు బోగస్‌గా చెబుతున్నారు. తమ రికార్డులలో పేర్లు లేవని చెబుతున్నారు. ఈ రికార్డులు ఏమయ్యాయన్నది రహస్యంగా మిగిలిపోయింది. పట్టాలు మంజూరు చేసిన అధికారే ఆ రికార్డులను తన ఇంట్లో పెట్టుకున్నారని కొందరు, ఆ రికార్డులను మాయం చేశారని మరికొందరు చెబుతున్నారు. చివరిగా అయితే ప్రజలు నష్టపోయారు. ఈ మధ్యకాలంలో కురుగుంట్లలో ఓ స్థలం విషయంపై రెవెన్యూ అధికారులే విభిన్న నివేదికలు ఇచ్చారు. కొన్ని నెలల క్రితం ఈ పట్టా తమ రికార్డులలో లేదని ఇస్తే, ప్రస్తుతం ఇదే పట్టా ఉందని నివేదిక ఇచ్చారు. దీంతో బాధితులు ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు.

**అర్బన్ ఆర్ఐ తీరుతో తీవ్ర ఇబ్బందులు :** అనంతపురం అర్బన్ ఆర్ఐ తీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి పనికీ పైసలిస్తేనే స్పందిస్తున్నారు. ఏమైన అంటే ప్రొటోకాల్ ఉందని, రూ.లక్షల్లో ఖర్చవుతుందని, డబ్బులు ఇవాల్సిందేనని చెబుతున్నారు. పైగా తాను ఎమ్మెల్యే మనిషిని అని బెదిరిస్తు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు ప్రజలే చెబుతున్నారు. ఫ్యామిలీ సర్టిఫికేట్ అయితే ప్రజలు కాళ్లు అరిగేలా తిరగాల్సిందే. దాని కోసం రూ.10వేలు అప్పచెబితే సాయంత్రంకల్లా సర్టిఫికేట్ మంజూరవుతోంది. ఇక ప్రతి పనికీ డబ్బులిస్తేనే ఆయన స్పందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బోగస్ పట్టాలపైన, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విశ్వసనీయతకు నిదర్శనం పత్రికలే

• జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్
• జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పేదలకు అల్పాహార ప్యాకెట్లు పంపిణీ



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 16:** డిజిటల్ మీడియా యుగంలోనూ ప్రజలకు నిజమైన వార్తలను అందిస్తూ.. విశ్వసనీయతకు నిదర్శనంగా పత్రికలు పనిచేస్తున్నాయని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు బచ్చోటి భాస్కర్ అన్నారు. ఆదివారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్, కొత్త బస్టాండ్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలో ఉన్నటువంటి నిరుపేదలకు అల్పాహార ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సమాచారాన్ని చేరవేసే మాధ్యమాలే పత్రికలు అన్నారు. పత్రికలు వార్తలను తెలపడమే కాకుండా విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్ గా పిలవబడే జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా.. ప్రజా గళాన్ని తమ కలంతో నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారన్నారు. వృత్తిని దైవంగా భావించి అట్టడుగు వర్గాల వారికి న్యాయం జరగాలన్నదే పత్రికల లక్ష్యమన్నారు. పాత్రికేయులు వృత్తిపరంగానే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సుబ్బ నరసింహులు, అలీ షేర్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా సంయుక్త కార్యదర్శి తుపాకుల సురేష్ బాబు, రాజంపేట ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు, ఉదయగిరి కళ్యాణ్, రాయలు, కోశాధికారి సునీల్, మధుసూదన్, నరసింహ, దుర్గయ్య, చామంచి వెంకటసుబ్బయ్య, రవీంద్ర, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, అధికారులు కట్టుబడి పనిచేయాలి

- క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 16:** రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల సమస్యలు, అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ని పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశ్యాలవ, పుష్పగుచ్ఛమ్మలతో మంత్రి ని ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.



## భక్తి కనకదాసు జయంతి వారోత్సవాలు



**గుంతకల్లు – సూర్య వాస్తవం, నవంబర్ 16:** గుంతకల్లు పట్టణం బీరప్ప సర్కిల్ నందు ఉన్న గుంతకల్లప్ప ఫంక్షన్ హాల్‌లో కురుబ సంఘం నాయకులు, కురుబ సోదరులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజన మహెూత్సవ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి సూచనల మేరకు ఈ యొక్క వనభోజన కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం యువ నాయకులు మంజునాథ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా కురువ సంఘం నాయకులుతో కలిసి కనకదాసు విగ్రహానికి పూలమాల వేసి భక్తి కనకదాసు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ వి ఆర్ మోహన్, కురుబ మహదేవ్, కురుబ సాంబ, కురువ శివన్న, కురుబ సుధాకర్, కురుబ సంఘం నాయకులు, కురుబ సోదరులు పాల్గొన్నారు.



## చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ

- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**పామిడి – సూర్య వాస్తవం, నవంబర్ 16 :** గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణ టౌన్ కన్వీనర్ బొమ్మ మోహన్ కృష్ణ భార్య ప్రమాదవశాత్తు మృతి చెందిన సందర్భంగా, మంగలి లక్ష్మి భర్త మృతి చెందిన సందర్భంగా చెరో 5 లక్షల చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ చేసిన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన తనయుడు పామిడి, గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



**గోరంట్ల – సూర్య వాస్తవం, నవంబర్ 16:** గోరంట్ల శాఖ గ్రంథాలయం నందు ఆదివారం గ్రంథాలయాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య మరియు డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్ ల చిత్రపటాలకు గ్రంథాలయ అభివృధి కమిటి గౌరవ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగ పెద్దలు వారు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య,గాడి చర్ల హరి సర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, ఎస్. ఆర్. రంగనాథన్ తదితరులు గ్రంథాలయ స్థాపన కొరకు వాటి అభివృద్ధికి, గ్రంథాలయాలు ప్రగతి వైపు నడిపించే ప్రయత్నంలో వారి యొక్క సొంత ఆస్తులు దానం, వ్యక్తిగత జీవితం సైతం త్యాగం చేసి పౌర గ్రంథాలయాల కోసం పని చేసిన మహనీయులు అని వారి త్యాగాలు పిల్లలకు తెలియ జేశారు ,ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ శ్రీరాములు, ఉపాధ్యక్షులు శ్రీదేవి కమిటీ కార్యవర్గ సభ్యులు నరహర మూర్తి, వెంకటరమణప్ప, బాబయ్య, లక్ష్మీదేవి, గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రయాణికుడికి బ్యాగ్ అప్పగింత



**కదిరి – సూర్య వాస్తవం, నవంబర్ 16:** ఆర్టీసీ బస్సులు బ్యాగు మరిచిపోయిన ప్రయాణికుడికి ఆర్టీసీ అధికారులు ఆదివారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ కంట్రోల్ పాయింట్‌లో బ్యాగును అప్పగించారు. ప్రయాణికులు ఇద్దరు అ ప్రయాణికులు ఇద్దరు అనంతపురం నుండి మదనపల్లికి వెళ్ళుటకు మొదట కదిరి డిపో బస్సులో ఎక్కి తిరిగి మదనపల్లి బస్సు రాగ ఆ బస్సు ఎక్కారు. కానీ కదిరి డిపో బస్సు ఎక్కినపుడు ఆ బస్సులో పెట్టిన నా బ్యాగులో ఉన్న మొత్తము లగేజీ అంతా కదిరి డిపోలో నాకు ఆర్టీసీ సిబ్బంది అందజేసినట్లు ప్రయాణికులు తెలిపారు.. శ్రీ పెద్దన్న సూపరెండెంట్ ట్రాఫిక్, ఆర్.నాగ సుబ్బయ్య, ట్రాఫిక్, డి.సూప రెండెంట్, కె.బాలు నాయక్ డి.సూప రెండెంట్ అకౌంటెంట్, ఎన్.చంద్రశేఖర్ సీనియర్, సహాయకులు పర్సనల్ విభాగము, ఆధ్వర్యంలో వారి వస్తువులు అందజేజయడం జరిగినది, కాని ఆ బస్సు కండక్టర్ సుహానా బేగం, 576707, అని తెలిపిన సలీమ్ బేగ్ 400986, ఏ,డీ,సి,కి, పైన తెలిపిన, కండక్టర్‌కి, ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నాము.

## దూదేకుల నూతన కమిటీ నియామకం

- షేక్ సలీమ్



నెల్లూరు – సూర్య వాస్తవం, నవంబర్ 16: నెల్లూరు జిల్లా దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్, యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో అనంతసాగరం మండల నూతన కమిటీ ని నియమించడం జరిగింది. మండల అధ్యక్షులు గా నాసరయ్య , ప్రధాన కార్యదర్శిగా షేక్ షాజహాన్, యూత్ మండల అధ్యక్షులుగ షేక్ షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా వెంకట్ బాబు,మండల మహిళా అధ్యక్షురాలు గా ప్యారిజన్ ను ఎంపిక చెయ్యడం జరిగింది. జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్ మాట్లాడుతూ అనంతసాగరం మండలం లో దూదేకుల కుల సర్టిఫికెట్ ల కోసం నెల్లూరు వచ్చి తీసుకొని పోవడం జరుగుతుందని, ఇకనుండి మండలం లోని మినగల్లు గ్రామానికి వెళ్లి అనంతసాగరం మండల అధ్యక్షులు నుండి కుల సర్టిఫికెట్ పొంది , తహసీల్దార్ కు దరఖాస్తు చేసుకోవాలని, మండలం లో ఏమైనా దూదేకుల కులస్తులు సమస్యల మీద నూతన కమిటీ పోరాడాలని , సమస్య పరిష్కారం కాకుంటే జిల్లా కమిట్ దృష్టికి తీసుకుని రావాలని కోరడమైనది. జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ మాట్లాడుతూ అనంతసాగరం మండల్ మినగల్లు గ్రామంలో 47 దూదేకుల కుటుంబాలు ఉన్నాయని, గ్రామములో ఉన్న సామాజిక వర్గాలలో దూదేకుల కులస్తులు 2 వ స్థానం లో ఉన్నారని , స్థానిక సంస్థల ఎన్నికల్లో దూదేకుల కు అవకాశం కల్పించాలని, మండలంలో ఉన్న దూదేకుల కులస్తుల వివరాలు సేకరించి అధికారులకు, స్థానిక శాసన సభ్యులకు సమాచారం అందిస్తామని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్, యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్ ( అగ్ని ), జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ షరీఫ్ , నగర ప్రధాన్ కార్యదర్శి ఎస్ మస్తాన్ వలి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బార్లు, రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు

**• జిల్లా యస్.పి. డా.అజిత వేజెండ్ల**





**నెల్లూరు – సూర్యవాస్తవం, నవంబర్ 16:** జిల్లాలో నేరాలను నియంత్రించడం, అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయుట, ప్రజలలో భద్రతా వాతావరణాన్ని మరింతగా బలోపేతం చేయడమే లక్ష్యంగా, జిల్లాలోని రెస్టారెంట్, బార్లను ఆకస్మిక తనిఖీలు చేసి నియమ నిబంధనలను పరిశీలించి తగిన సూచనలు చేసిన పోలీసులు.జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు గత రాత్రి రెస్టారెంట్, బార్లలోని రికార్డులు, లైసెన్స్, ఫుడ్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ ఎన్ ఓ సి లను తనిఖీ నిర్వహించి, అక్కడ పరిస్థితులను పరిశీలించిన పోలీసులు. ఎౕ లీ ్ౕ అధికారులు తనిఖీలలో, బార్, రెస్టారెంట్లు సరైన లైసెన్సులతో నడుపుతున్నారా? నిర్ధారించబడిన మూసే సమయాలను పాటిస్తున్నారో లేదా? మద్యపాన నియంత్రణ చట్టాలను గౌరవిస్తున్నారా? ఇతర చట్టపరమైన షరతులను పాటిస్తున్నాయో లేదో సమగ్రంగా పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా స్థానికేతర పోలీసు అధికారులతో 29 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, బార్, రెస్టారెంట్లును ఆకస్మిక తనిఖీ చేయగా, సదరు 25 బార్, రెస్టారెంట్ లకు ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఎన్ ఓ సి లేవని, బార్, రెస్టారెంట్ లకు ట్రేడ్ లైసెన్స్ లేవని, బార్, రెస్టారెంట్ లకు సి సి కెమెరాల మానిటరింగ్ లేవని, బార్, రెస్టారెంట్ లకు వెహికల్స్ పార్కింగ్ లేవని బార్, రెస్టారెంట్ లకు ఫుడ్ లైసెన్స్ లేవని, పై నిబంధనలు ఉల్లంఘనలకు గానూ సంబంధిత ఎల్, ఓ పోలీసు అధికారులు పబ్లిక్ సేఫ్టీని దృష్టిలో పెట్టుకొని చట్ట పరిధిలో తీసుకోవాల్సిన తగు చర్యల గురించి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తనిఖీలను నిర్వహించిన పోలీస్ అధికారులు, వ్యాపార యజమానులు, స్టాఫ్ తో విస్తృతంగా మాట్లాడి,ప్రజా భద్రత విషయం లో వారికి తగిన సూచనలు ఇచ్చారు.అన్ని రకాల లైసెన్సు చట్టబద్ధంగా, సమయానికి రివ్యూ చేయబడి, ప్రదర్శించడానికి వీలుగా ఉండాలి. లైసెన్స్ లేకుండా లేదా గడువు మీరిన లైసెన్సుతో పనిచేస్తున్న స్థావరాలపై చట్ట పరిధిలో నోటీసు లో జారీ చేయడం తో పాటు తగు చర్యలు తీసుకోబడతాయి.ప్రాంగణంలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలు లేదా అసాంఘిక ప్రవర్తనకు అవకాశం ఇవ్వకూడదు. ప్రాంగణం అంతటా సీసీటీవీ నిఘా తప్పనిసరి. ఏపీ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం సి సి కెమెరాలు తప్పని సరిగా అన్ని బార్, రెస్టారెంట్ లలో ఏర్పాటు చేసుకోవాలి. లేనిచో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును.వ్యాపార యజమానులకు, మేనేజర్లకు ఈ విషయంలో తగిన సూచనలు జారీ.ఇలాంటి ఆకస్మిక తనిఖీలు క్రమం తప్పకుండా కొనసాగించబడతాయి. నియమాలు ఉల్లంఘించిన అన్ని స్థావరాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోబడతాయి. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు గానీ, డయల్ 112 కు గానీ తెలియచేయాలని ప్రజలకు సూచన.

### కాపు భవన నిర్మాణానికి

# ఎమ్మెల్యే కృష్ణారెడ్డి 25 లక్షల ఆర్థిక సాయం



**నెల్లూరు – సూర్య వాస్తవం, నవంబర్ 16:** కావలి పట్టణం వేటూరి రామిరెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించిన కాపుల కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ని కాపు కులస్తులు ఘన స్వాగతం పలికారు. కాపు మహిళల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి? కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ని ఘనంగా సన్మానించిన కాపు కమిటీ సభ్యులు, మహిళలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిజాయితీకి మారుపేరు కాపు కులస్తులది. సాధించాలనే శక్తి, ఐక్యత కాపుల ప్రత్యేకత. నా విజయంలో కీలక పాత్ర పోషించిన ఈ కాపులను నేను జీవితాంతం మరవను. అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాపు భవన నిర్మాణానికి వంతుగా 25 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాను. అని ప్రకటించగా సభలో ఆనందంతో హర్షధ్వానాలు మారు మోగాయి. కాపు నాయకులు, మహిళలు, యువత ఈ నిర్ణయాన్ని అభినందించారు. కాపు కులస్తులు కలిసి కట్టుగా ఉన్నప్పుడే అభివృద్ధి, శక్తి, సామాజిక శ్రేయస్సు సాధ్యం. మీ ఐక్యతే మీ బలం. ఇలాగే ప్రేమతో, విశ్వాసంతో వచ్చే కార్తీక వనభోజనాన్ని కాపు కులస్తులు అందరూ ఒక కుటుంబంలా కలిసి జరుపుకోవాలి”అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ప్రియ శిష్యుడు మావిడాల సాయికుమార్, తన గురువు మీద ప్రేమతో ఎమ్మెల్యే పాటలను ప్రత్యేకంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత పాల్గొన్నారు.



Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



## రైతు సేవా కేంద్రాలలో 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ



**గాండ్లపెంట – సూర్య వాస్తవం, నవంబర్ 16:** మండలంలోని వ్యవసాయ కార్యాలయంలో ప్రత్యామ్నాయ విత్తనాలు అయినటువంటి ఉలవలు 80% శాతం సబ్సిడీ లో రైతు సేవా కేంద్రాలలో ప్రత్యామ్నాయ విత్తనాలు కింద ఉలవలు అందుబాటులో ఉన్నాయి. కావలసిన రైతులు పట్టా దారి పాసు బుక్ జీరాక్స్ , ఆధార్ కార్డు జిరాక్స్, ఓ.టీ.పీ కోసం ఫోన్ తో రైతు సేవా కేంద్రాలను సంప్రదించవలెను. 10 Kg లు పూర్తి ధర 560/- రూపాయలు 80% శాతం సబ్సిడీ పొగ రైతులు 112 రూపాయలు చెల్లించి ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి, యస్ షాదాబ్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో బంగారు పతకం సాధించిచన చిన్నారులు

**- అభినందించిన ఎమ్మెల్యే**



**పామిడి – సూర్య వాస్తవం, నవంబర్ 16:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్. ఎన్టీఆర్ జిల్లాలోని నున్న గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన అండర్-14, 17,19 రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో బంగారు పతకం సాధించి, జాతీయస్థాయి కుస్తీ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులను గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పామిడి మండలం ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ క్రీడాకారుల అభినందించడం జరిగింది. ఈ క్రీడాకారులను తయారుచేసినటువంటి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లో పనిచేస్తున్నటువంటి ఇండియా కుస్తీ కోచ్ ఎన్. రాఘవేంద్రని అభినందించడం జరిగింది.గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ జాతీయస్థాయిలో కూడా మెడల్ సాధించి మన రాష్ట్రానికి, మన జిల్లాకి మంచి పేరు తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు బొల్లి శ్రీనివాస్, ప్రభాకర్ చౌదరి అలాగే సీరియల్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌసను కలిసిన గోరంట్ల మైనార్టీ నాయకులు



**గోరంట్ల – సూర్య వాస్తవం, నవంబర్ 16:** పద్మశ్రీ అవార్డు గ్రహీత, హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ సోమందేపల్లి లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు పద్మశ్రీ అవార్డు గ్రహీత, హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా విచ్చేసిన మాజీ గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ గౌస్ ను గోరంట్ల మండలంలోని ముస్లిం మైనార్టీ నాయకులు, మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, అమానుల్లా, ఉస్మాన్ ఖాన్, ఎస్ వి.నారాయణ తదితరులు కలిశారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలి

- ఈ నెల 30 న కడపలో ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి : ఏఐటియుసి
- పవన్ కళ్యాణ్ మాట నిలబెట్టుకోవాలి - పెండింగ్ క్లైములు వెంటనే పరిష్కరించాలి



**తిరుపతి – సూర్య వాస్తవం, నవంబర్ 16:** బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పుత్తూరు డివిజన్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్లో శరవణ మేస్త్రి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఐ టి యు సి ప్రైవేట్ బిల్లు ద్వారా సాధించిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టంను రాష్ట్రంలో గతంలో చంద్రబాబు జగన్మోహన్ రెడ్డిలు సంక్షేమ చట్టాన్ని నీరుగార్చాలని భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టారని గతంలో జరిగిన ఎన్నికల సందర్భంగా కూటమి నేతలు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరిస్తామని పెండింగ్ క్లైమేలను పరిష్కరిస్తామని మరి ముఖ్యంగా పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ తరఫున భవన నిర్మాణ కార్మికులకు కోటి రూపాయల విరాళంగా సంక్షేమ చట్టానికి జమ చేస్తానని తాడేపల్లి గూడెంలో జరిగిన బహిరంగ సభలో ప్రకటించిన విషయాన్ని మరిచిపోవద్దని గతంలో చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు పవన్ కళ్యాణ్ లు ప్రచార సభలలో పాదయాత్రలలో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయలేదని హామీల అమలు కోసం పవన్ కళ్యాణ్, లోకేష్ని కలవడం వినతి పత్రాలు ఇవ్వడం అధికారులను కలవడం విజ్ఞాపనలు ఇవ్వడం జరిగిందని అయినా పట్టించుకోవడంలేదని భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని పెండింగ్ క్లైములు అలాగే ఉన్నాయని వీటి సాధన కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పోరాటాలకు సిద్ధమవుతుందని అందులో భాగంగా ఈనెల 30వ తేదీన కడపలో ప్రాంతీయ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ప్రాంతీయ సదస్సులు రాయలసీమ మరియు నెల్లూరు జిల్లాల భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొంటారని వారి సమస్యల పరిష్కారం కోసం ఇక్కడే నుండి పోరాట కార్యక్రమాన్ని ప్రకటిస్తారని అలాగే విజయవాడ విశాఖపట్నంలో కూడా ప్రాంతీయ సదస్సులను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని డిసెంబర్ మాసంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిస్తామని ఈలోపు కచ్చితంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తిరిగి పునరుద్ధరించి పెండింగ్ క్లైములు పరిష్కరించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎస్ చంద్రబాబు శెట్టిపల్లి రవి సిపిఐ పుత్తూరు కార్యదర్శి మహేష్ ఏఐటియుసి డివిజన్ అధ్యక్షులు గోపి. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శరవణ బాబు కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ ఆచారి, రామయ్య, జై శంకర్, కైలాసం శ్రీనివాసులు జి చంద్రశేఖర్ నారాయణ మనం బాబు మునిరత్నం ఎస్ బాబు, పరంధామ చిరంజీవి భాస్కర్ జైలా శంకర్ ప్రసాద్ వెంకటేష్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# భక్త కనక దాసు 358 వ జయంతి వేడుకలు

**గుత్తి – సూర్య వాస్తవం, నవంబర్ 16:** గుత్తి పట్టణంలో సమస్త కురువ కులస్తుల ఆరాధ్య దైవం భక్త కన క దాసు 358వ జయంతి ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. కురుబ సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు అంతపురం జిల్లా కు రుబ అధ్యక్షుడు రాజహంస శ్రీని వాసులు భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలు వేసి కేకు కట్ చేసి నివాళులు ఘనంగా అర్పించారు. అనంతరం రాజ హంస శ్రీనివాసులు మాట్లాడు తూ గుత్తి పట్టణములో భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఈ మహానీయుల జీవిత కాలం ఎంతో మందికి ఆదర్శప్రా యంగా నిలుస్తుందని అన్ని కులా లు అన్ని మతాలువారు గౌరవిం చే మహానుభావులు ఈ కనకదాసు అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో గుత్తి పట్టణ అధ్యక్షుడు పర్వతం భీమ లింగయ్య, వైస్ ప్రె సిడెంట్ కుమార్, గౌరవ అధ్యక్షులు రంగయ్య, శంకర్, కుల్లయప్ప, నాగ, వన్నె దొడ్డి బేడల వెంకటరా ముడు, కాంట్రాక్టు నాగరాజు, పర్వతం శేఖర్, మండల కురుబ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో తల్లి కుమారుడికి తీవ్ర గాయాలు

**గోరంట్ల – సూర్య వాస్తవం, నవంబర్ 16:** గోరంట్ల మండలంలోని బూదిలి రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి కుమారుడు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు, వారిలో తల్లి పరిస్థితి విషమంగా మారిన సంఘటన చోటుచేసుకుంది. చిలమత్తూరు మండలంలోని బీపీ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి, ఆమె కుమారుడు అమర్నాథ్ రెడ్డి లు ద్విచక్ర వాహనంలో గోరంట్ల వైపుకు వస్తుండగా మార్గమధ్యంలోని షిరిడి సాయిబాబా దేవాలయం సమీపంలో జరుగుతున్న హైవే రోడ్డు విస్తరణ పనులలో భాగంగా ఆగి ఉన్న నీటి లారీ ట్యాంకర్ ను వెనుక వైపు నుండి ఢీకొన్నారు,దీంతో లక్ష్మీదేవి తలకు తీవ్ర గాయాలయ్యాయి,అమర్నాథ్ రెడ్డి గాయపడ్డాడు. దీంతో వెంటనే 108 వాహనంలో గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు డాక్టర్ వినోద్ కుమార్ నిర్వహించారు. అయితే లక్ష్మీ దేవి తలకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా మారింది. మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఏఎస్ఐ షేక్షావలి సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854